# ఆ రెండు రహదారులే పెండింగ్

**మిగతా లింకు రోడ్లన్నీ బీటీగా..**

- కోదాడ మండలంలో ముమ్మరంగా బీటీ, డబుల్ రోడ్డు నిర్మాణ పనులు
- కూచిపూడి- గణపవరం, తొగర్రాయి- గుడిబండ దారులనూ తారు రోడ్లుగా మార్చాలని ప్రజల వేడుకోలు


కూచిపూడి- గణపవరం గ్రామాల మధ్య ఉన్న మెటల్ రోడ్డు


కాపుగల్లు- కూచిపూడి గ్రామాల మధ్య కొనసాగుతున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులు

**కోదాడరూరల్ :** కోదాడ మండలంలో రెండు లింకు రోడ్లు మినహా మిగతావన్నీ బీటీ రహదారులుగా మారాయి. కూచిపూడి నుంచి గణపవరం, తొగ ర్రాయి నుంచి గుడిబండ వరకు మాత్రమే మెటల్ రోడ్లుగా ఉన్నాయి. ఈ రెండు రోడ్లను బీటీగా మారిస్తే మండలంలో వంద శాతం లింకు రోడ్లు తారు రోడ్లుగా మారినట్లే. కూచిపూడితో పాటు తొగ ర్రాయి రోడ్లు బీటీగా మార్చాలని ఆయా గ్రామాల ప్రజలు విన్నవించుకోగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపారు. కూచిపూడి నుంచి గణపవరం గ్రామాల మధ్య ఐదు కిలో మీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మిస్తే కూచిపూడితో పాటు తండా, మేళ్ల చెర్వు మండలంలోని పలు గ్రామాల ప్రజలు కోదాడ, హుజూర్‌నగర్ పట్టణాలకు వెళ్లేం దుకు దూరభారం తగ్గుతుంది. అదేవిధంగా మండ లంలోని పలు గ్రామాలతో పాటు హుజూర్‌నగర్ ప్రాంతాలకు చెందిన ప్రజలు జగ్గయ్యపేటకు కోదాడ మీదుగా చుట్టూ తిరిగి కాకుండా నేరుగా వెళ్లేందుకు వీలుంటుంది. ఇక తొగర్రాయి నుంచి గుడిబండ గ్రామాల మధ్య ఉన్న మూడున్నర కిలోమీటర్ల మట్టి రోడ్డును బీటీగా మారిస్తే ఆయా గ్రామాలతో పాటు పులిచింతల పునరావాస కేంద్ర మైన అడ్లూరు గ్రామ ప్రజలకు, రైతులకు కూడా ఎం తో ప్రయోజకరంగా ఉంటుంది.

**ముమ్మరంగా రోడ్ల నిర్మాణ పనులు..**

మండలంలో వాహనాలు ఎక్కువగా తిరిగే గ్రామా ల్లో ప్రస్తుతం బీటీ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరం గా సాగుతున్నాయి. మేళ్లచెర్వు రోడ్డు నుంచి గణప వరం గుడి వద్దకు రూ.84 లక్షలతో, కాపుగల్లు రోడ్డు నుంచి గుడిబండ కాలనీకి రూ.70 లక్షలతో, చిమిర్యాల నుంచి కొత్తగూడెం వరకు రూ.49 లక్షల తో నూతనంగా బీటీ రోడ్లు వేస్తున్నారు. అదేవిధం గా ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు, డబుల్‌రోడ్ల నిర్మాణ పనులు కూడా చేపడుతున్నారు. మేళ్లచెర్వు రోడ్డు నుంచి కాపుగల్లు మీదుగా రెడ్లకుంట వరకు రూ. 20 కోట్లతో డబుల్ రోడ్డు చేపడుతున్నారు. తమ్మర నుంచి బండపాలెం వరకు రూ.కోటి, గణప వరం క్రాస్‌రోడ్ నుంచి ఆ గ్రామంలోకి రూ.50 లక్ష లతో, కూచిపూడి తండా రోడ్డుకు రూ.20 లక్షలతో, చిమిర్యాల నుంచి మంగళితండాకు రూ.50 లక్షలతో రోడ్లకు మరమ్మతు పనులు జరుగుతున్నాయి.

### బీటీ రోడ్డు మంజూరు చేయాలి



గుడిబండ, తొగర్రాయి గ్రామాల మధ్య బీటీ రోడ్డు నిర్మిస్తే ఆ రెండు గ్రామాలతో పాటు అడ్లూరు గ్రామ స్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రజల రాకపోకలతో పాటు రైతులకు, వ్యవసాయ ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలు కూడా వెళ్లేందుకు వీలుంటుంది. ప్రజాప్రతినిధులు స్పందించి బీటీ రోడ్డు మంజూరు చేయాలి

– కుక్కడపు నాగరాజు, గుడిబండ

### ఇబ్బందులు తప్పనున్నాయి



మేళ్లచెర్వు రోడ్డు నుంచి గణపవరం గ్రామం వరకు గల డొం క రోడ్డును బీటీలుగా మార్చేందుకు, అదేవిధంగా గణప వరం వరకు మరో పాత రోడ్డుకు మరమ్మతులు మంత్రి ఉత్త మ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి నిధులు మంజూరు చేశారు. ఈ రెండు రోడ్ల నిర్మాణాలతో ప్రజలు, వాహ నాదారుల ఇబ్బందులు తప్పనున్నాయి.

– ఇర్ల సీతారాంరెడ్డి, గణపవరం

## క్లుప్తంగా

### ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం


ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్న అధికారులు

**నేరేడుచర్ల :** మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం వార్డు ఆఫీసర్లు దుకాణాల్లో ఆకస్మి కంగా తనిఖీలు నిర్వహించి 10 కేజీల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకు న్నారు. ఈ సందర్భంగా వార్డు ఆఫీసర్లు మాట్లాడుతూ.. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న కవర్లను స్వాధీనం చేసుకొని, దుకాణాల యజమానులకు జరిమాన విధించి నట్లు తెలిపారు. ప్లాస్టిక్ కవర్లలో సరుకులు ఇస్తే దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

### డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీల విజేతలకు బహుమతులు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఆలయ చైర్మన్ శ్రీను

**గరిడేపల్లి :** మండలంలోని పొనుగోడు గ్రామం లో మహాశివరాత్రి సందర్భంగా శ్రీత్రిలింగేశ్వర ఆలయంలో నిర్వహించిన డాన్స్ బేబీ డ్యాన్స్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు సోమవారం బహుమతులు అందజేశారు. మొదటి బహు మతి పళ్ల జోష్ణవి, ద్వితీయ బహుమతి సౌమ్య, తృతీయ బహుమతి సమంత అందుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీను, అర్చకులు సతీష్‌శర్మ, భద్రయ్య, సుధా కర్, సైదరాజు తదితరులు పాల్గొన్నారు.

### నేడు భక్త చింతామణి పద్యనాటకం ప్రదర్శన

**మఠంపల్లి :** మండలంలోని యాతవాకిళ్లలో మంగళవారం రాత్రి 8 గంటలకు స్థానిక శ్రీవేం కటేశ్వర నాట్య కళామండలి ఆధ్వర్యంలో ఆం ధ్రా, తెలంగాణ కళాకారులు సంయుక్తంగా భక్త చింతామణి నాటకాన్ని ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు, మాజీ సర్పంచ్ కోలాహలం కృ ష్ణంరాజు తెలిపారు. సోమవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. గ్రామ పెద్దల సహకారంతో ఈ నాటకాన్ని గ్రామ పం చాయతీ కార్యాలయం వద్ద ప్రదర్శించను న్నట్లు తెలిపారు. సమావేశంలో మాజీ సర్పం చ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు, మాజీ ఉపసర్పంచ్ శాంతి నరసింహారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఎల్లావుల నాగయ్యయాదవ్, పాతకోటి నాగయ్య, కొత్తూరు వెంకన్న తదితరులు ఉన్నారు.

### ఉపాధి హామీ పనులు ముమ్మరం చేయాలి


రావిపహాడ్‌లో రోడ్డు పునరుద్ధరణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఆంజనేయులు

**మోతె :** మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు ముమ్మరం చేయాలని మోతె ఇన్‌చార్జ్ మండల అభివృద్ధి అధికారి టి.ఆంజనేయులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని రావిపహాడ్‌తో పాటు పలు గ్రామాల్లో జరుగు తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలిం చి మాట్లాడారు. ప్రతి గ్రామంలో ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని సిబ్బందిని ఆదేశిం చారు. గ్రామాల్లోని నర్సరీలను బాధ్యతాయు తంగా సంరక్షించాలన్నారు. నర్సరీల్లో మొక్క లకు నీడనిచ్చే షేడ్ నెట్లను ఏర్పాటు చేయిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రావిప హాడ్ పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఫీల్డ్ అసి స్టెంట్ మామిడి లక్ష్మి, కూలీలు పాల్గొన్నారు.

### పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కల్పించాలి


మాట్లాడుతున్న లక్ష్మి

**నేరేడుచర్ల :** పని చేస్తున్న ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కల్పించాలని ప్రగతి శీల మహిళా సం ఘం నియోజకవర్గ అధ్యక్షురాలు లక్ష్మి డిమాం డ్ చేశారు. సోమవారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డారు. దేశంలో మహిళలపై దాడులు, అత్యా చారాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంతో పాలక వర్గాలు విఫలమవుతున్నాయని ఆరోపించారు. ఈ నెల 8వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో శ్రామిక వర్గ మహిళా దినోత్సవాన్ని జరపాలన్నారు. మహిళలందరూ ఐక్యంగా ఉం డి హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ సమావేశంలో మహిళా సంఘం డివిజన్ కార్య దర్శి పావని, ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, శ్యామల, నాగేందర్ తదితరులు ఉన్నారు.

## శివపార్వతులకు పవళింపు సేవ


పవళింపు సేవ నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

**హుజూర్‌నగర్‌రూరల్ :** మండలంలోని బూరుగడ్డ లో గల శ్రీనల్లకట్ట సంతాన కామేశ్వరి సమేత శంభు లింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శివపా ర్వతులకు పవళింపు సేవ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, సేవాకాలం, అలంకరణ, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్ర మంలో ఆలయ చైర్మన్ చిమట సైదులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## రజనీకాంత్ ఆచార్యులుకు విశ్వశాంతి ఉగాది పురస్కారం


రజనీకాంత్ ఆచార్యులుకు పురస్కారం అందజేసి సన్మానిస్తున్న నిర్వాహకులు

**చిలుకూరు :** మండల కేంద్రంలోని కాలువ ఒడ్డున గల శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ అర్చకుడు చించాపట్నం రజనీకాంత్ ఆచార్యులుకు జాతీయ స్థాయి విశ్వశాంతి ఉగాది పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని శ్రీ ఆర్యాణిసకల కళా వేదికలో జరిగిన కార్యక్రమంలో రజనీకాంత్‌కు కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దూపాక శ్రీధర్ బం గారు పతకం, చేతికి స్వర్ణ కంకణం, బుద్ధుడి విగ్ర హం, మెమెంటో, ప్రశంసాపత్రం అందజేసి శాలువాతో సన్మానించారు. అర్చక, జ్యోతిష్య, సాహితీ రంగాల్లో అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి తనకు ప్రోత్సాహకంగా ఈ పురస్కారం అందించినట్లు రజనీకాంత్ తెలిపారు. ఈ సంద ర్భంగా చిలుకూరు గ్రామస్తులు, దేవాలయం కమిటీ సభ్యులు ఆయనను అభినందించారు.

## ఎంఈఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుల ఎన్నిక


మాతంగి ఉపేందర్


ప్రకాష్

**నడిగూడెం :** మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపా ధ్యక్షుడిగా నడిగూడెం మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు పాతకొట్ల ప్రకాష్ ఎన్నిక య్యారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంద దేవేందర్ ప్రసాద్ సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం నడి గూడెంలో ప్రకాష్ విలేకరులతో మాట్లాడుతూ.. మాదిగ ఉద్యోగుల సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ప్రకాష్‌కు స్థానిక ఎంఈఎఫ్ నాయకు లు అభినందనలు వ్యక్తం చేశారు.

**నెమ్మాది ఉపేందర్ ఎన్నిక**

**మునగాల :** మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఎంఈ ఎఫ్) జిల్లా ఉపాధ్యక్షుడిగా మునగాల మండలంలోని తాడువాయి గ్రామవాసి, తాడువాయి ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నెమ్మాది ఉపేందర్ ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని జరిగిన జిల్లా నూతన కమిటీ సమావేశంలో ఐబీఎస్ సెమినార్‌లో రాష్ట్ర అధ్యక్షుడు మంద దేవేం ద్రప్రసాద్, జాతీయ ప్రధాన కార్యదర్శి డా.కత్తి వెంక టేశ్వర్లు సమక్షంలో ఆయనను ఎన్నుకున్నారు. ఈ సం దర్భంగా ఆయన సోమవారం మునగాలలో మాట్లా డుతూ.. మంద కృష్ణమాదిగ నాయకత్వంలో ఏబీసీడీ వర్గీకరణ సాధించడంతో పాటు దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సుకు జరిగే పోరాటాల్లో తనవంతు పాత్ర పోషిస్తానన్నారు.

## కాగితరామచంద్రాపురంలో వైద్య శిబిరం


వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

**నడిగూడెం :** వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని త్రిపురవరం ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.లక్ష్మీప్రసన్న కోరారు. నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని కాగితరామచంద్రా పురంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. కార్య క్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నారసింహుని నిత్యకల్యాణం


స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

**మఠంపల్లి :** మట్టపల్లి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యక ల్యాణాన్ని అర్చకులు వేదమంత్రాలతో సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల యంలో సుప్రభాతసేవ, నిత్యహోమం, మూల విరాట్‌కు పంచామృతాభిషేకం చేపట్టారు. శ్రీస్వామి అమ్మవార్లను పట్టువస్త్రాలతో వధూవరులుగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవం నిర్వహిం చారు. కల్యాణతంతులో భాగంగా విష్వక్సే నారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, మధుపర్కపూజ, మాంగల్యధారణ, తలంబ్రాల మహోత్సవం నిర్వహించారు. అదే విధంగా శ్రీస్వామివారిని ఆలయ తిరుమాడ వీధు ల్లో గరుడవాహనంపై ఊరేగింపు నిర్వహించారు. అదేవిధంగా స్థానిక శివాలయంలో శ్రీపార్వతీరామ లింగేశ్వరస్వామికి ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. అనంతరం నీరాజన మంత్ర పుష్పాలతో మహానివే దన గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లి రావు, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయ ణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, లక్ష్మీన రసింహ మూర్తి, ఆంజనేయాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు, మార్తి దుర్గాప్రసాద్‌వర్మ, సీతారామాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పౌల్ట్రీ రైతులను ఆదుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

**హుజూర్‌నగర్ :** రాష్ట్ర ప్రభుత్వం పౌల్ట్రీరంగాన్ని వ్యవసాయ అనుబంధ పరిశ్రమగా గుర్తించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ కోరారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి పదేళ్లకొకసారి పౌల్ట్రీ రంగం అతలాకుతలం అవుతుందని అన్నారు. ప్రస్తుతం బర్డ్‌ఫ్లూతో లక్షలాది కోళ్లు మృతి చెందుతు న్నాయని దీంతో పౌల్ట్రీ రైతాంగం తీవ్రంగా నష్టపో తుందని ఆయన తెలిపారు. సన్న, చిన్న కారు రైతు లు పౌల్ట్రీని ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందు తున్నారని, అటువంటి రైతులను ప్రభుత్వం గుర్తిం చి ఆదుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు వెంకటేశ్వర్లు, రమేష్, రమణ మహేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ


స్వపరిపాలన వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**నేరేడుచర్ల :** మండలంలోని మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వప రిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు.. ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠా లు బోధించారు. పలువురు విద్యా ర్థులు రాజకీయ నాయకులుగా, ప్రజా ప్రతినిధులుగా వ్యవహరిం చి ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరశురాము లు, ఉపాధ్యాయులు నవ్య, సత్యనారాయణ, శ్రీనివాస్, గురువయ్య, శ్రీనివాస్‌రావు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## అలరించిన భక్త చింతామణి నాటకం


భక్త చింతామణి నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు

**మేళ్లచెరువు:** మేళ్లచెరువు మండల కేంద్రంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు స్థానిక శంభులింగేశ్వర నాట్యకళామండలి ఆధ్వర్యం లో ఆంధ్రా, తెలంగాణ కళాకారులు ప్రదర్శించిన భక్త చింతామణి నాటకం విశేషంగా అలరించింది. ప్రముఖ హార్మోనిస్టు వినాయకరాజు దర్శకత్వంలో ఈ నాటకాన్ని ప్రదర్శించారు. అంతకుముందు శ్రీరామాంజనేయ యుద్ధ నాటకం ప్రదర్శించారు. కార్యక్రమంలో కళానాట్యమండలి అధ్యక్షుడు పోషం వెంకటరెడ్డి, మామిడి కొండలు, కళాకారులు షేక్ సైదులు, రామినేని రాంబాబు, శ్రీనివాసాచారి, ఉప్పు క్రిష్టారావు, పిల్లుట్ల వెంకటేశ్వర్లు, అశ్విని, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు వీడియో కాన్ఫరెన్స్

**మునగాల :** మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఉదయం పది గంటలకు వ్యవసాయ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో నిర్వహించే వీడియో కాన్ఫ రెన్స్‌కు ఆసక్తి గల రైతులు హాజరై విజయవంతం చేయాలని మండల వ్యవసాయాధికారి బి.రాజు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ కాన్ఫరెన్స్ లో ×పశుసంపద –పశువుల జాతి అభివృద్ధి×అనే అంశంపై శాస్త్రవేత్తలు తమ అభిప్రాయాలు తెలియ జేస్తారని తెలిపారు.

## కేసుల రాజీలో మళ్లీ మొదటి స్థానంలో నిలపాలి


న్యాయవాదుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి జిట్టా శ్యాంకుమార్

**హుజూర్‌నగర్ :** హుజూర్‌నగర్ న్యాయస్థానాల ప్రాం గణంలో ఈనెల 8న నిర్వహించబోయే జాతీయ మెగా లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులను రాజీ చేసి హుజూర్‌నగర్‌ను జిల్లాలో మళ్లీ మొదటి స్థానంలో నిలపాలని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ న్యాయస్థానాల ప్రాంగణంలో న్యాయవాదులు, పోలీస్ అధికారులతో ఆయన వేర్వేరుగా నిర్వహిం చిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్ అదాల త్‌లో కేసులను రాజీ చేసుకోవడంతో సత్వర న్యాయం లభిస్తుందని, కోర్టులలో పెండింగ్ కేసుల భారం తగ్గ తుందని తెలిపారు. పోలీసులు, న్యాయవాదులు కక్షి దారులను చైతన్యం చేసి అధిక సంఖ్యలో కేసులు రాజీ కావడానికి కృషి చేయాలని ఆయన సూచిం చారు. కార్యక్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొబ్బ కోటిరెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి, కోర్టు ఏజీపీ రేణుకాదేవి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, యాదగిరి, కృష్ణయ్య, జె.నాగేశ్వరరావు, జె.వీరయ్య, రమణారెడ్డి, నారాయణరెడ్డి, వి.అంజయ్య, జి.ప్ర శాంత్, కె.సురేష్, కె.నాగార్జున, పి.శ్రీనివాసరావు, సీహెచ్.వెంకటేశ్వర్లు, ఎంఎస్ రాఘవరావు, ప్రదీప్తి, సంధ్య, వెంకట్‌రెడ్డి, జె.సత్యనారాయణ, బి.శ్రీను, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐలు, ఎస్‌ఐలు, న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు


పవళింపు సేవ నిర్వహిస్తున్న అర్చకులు

**మేళ్లచెరువు :** మేళ్లచెరువు మండలకేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగే శ్వర స్వామి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి తో ముగిశాయి. స్వామి వారి పవ ళింపు సేవ రాత్రి పొద్దుపోయే వరకు నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామివార్ల కల్యాణ మూర్తుల ఉత్సవ విగ్రహాలను రంగురంగుల పూల తో అలంకరించిన ఉయ్యాల పై ఉంచారు. స్వామి ,అమ్మవార్లను పట్టు వస్త్రాలతో అలంకరించి పూజించారు. అనంతరం ఉత్సవమూర్తులకు మంగ ళహారతులు ఇస్తూ లాలి పాటలు పాడుతూ పవళిం పుసేవ అర్థరాత్రి దాటేవరకు నిర్వహించారు. అనం తరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ శంభిరెడ్డి, ఈఓ కొండారెడ్డి, అర్చకులు విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయ శర్మ పాల్గొన్నారు.

**హుండీ ఆదాయం రూ.39.54లక్షలు**

గతనెల 26 నుంచి ఈనెల 2వ తేదీ వరకు నిర్వహిం చిన జాతర హుండీని దేవాదాయశాఖ అధికారులు సోమవారం లెక్కించారు. మొత్తంఆదాయం రూ.39,54,127 వచ్చినట్లు వెల్లడించారు. ఇందులో ప్రత్యేక దర్శనం టికెట్ రూ.200, రూ.300 ఆదాయం రూ. 3,85,600, ప్రత్యేక దర్శనం రూ.100 టికెట్ ద్వారా రూ.4,77,700, మహాశివ రాత్రి హారతిద్వారా రూ. 4,06,900, స్వామి వారిక ల్యాణం ద్వారా రూ.14,000, కల్యాణం వద్ద కట్నాల ద్వారా రూ. 30,521, తలనీలాలు రూ. 300, తైబజారు ద్వారా రూ.10,85,510 , హుండీ ఆదాయం రూ.8,79,634 , కొబ్బరికాయలు అమ్ము కొనే హక్కు ద్వారా రూ.2,80,000, కొబ్బరిచిప్పలు స్వీకరించే హక్కు ద్వారా రూ. 38,000, లడ్డూ పులిహోర ప్రసాదం అమ్ముకునే హక్కు ద్వారా రూ.3,35,000, విరాళాలు రూ.5,000, అన్నదానం విరాళం రూ.14,962, హోమశాంతి పూజల ద్వారా రూ. 1000 ఆదాయం వచ్చినట్లు అధికారులు వివ రించారు. గత జాతర ఆదాయం కంటే ఈ సారి రూ.64, 238 అదనంగా వచ్చినట్లు చెప్పారు. కార్య క్రమంలో దేవాలయ చైర్మన్ శంభిరెడ్డి, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ భాస్కర్, ఈఓ కొండారెడ్డి, సిబ్బంది నర్సింహారెడ్డి, కొండారెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించాలి



సమావేశంలో మాట్లాడుతున్న పశ్య పద్మ

**కోదాడరూరల్ :** ప్రభుత్వం కౌలు రైతుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి పశ్య పద్మ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని బాలాజీనగర్‌లో గల ఎల్ఐసీ ఏజెంట్ భవన్‌లో నిర్వహించిన కౌలు రైతుల సంఘం నిర్మా ణ కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించిన ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించకపోవడంతో రైతు భరోసా, రుణమాఫీ, పంట బీమా, బోనస్ వంటి పథకాలు వారికి అందకుండా పోతున్నాయని అన్నారు. ఇప్ప టికైనా కౌలు రైతులను గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ నెల 10న దేశవ్యాప్తంగా జరిగే రైతు సంఘాల ధర్నాను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అం తకు ముందు కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణతో కలిసి రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపి రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొల్లు ప్రసాద్, కంబాల శ్రీను, దొడ్డా వెంకటయ్య, బెజవాడ వెంక టయ్య, రామారావు, నెహ్రూ, బండమీద వెంక టయ్య, నరసింహారెడ్డి, యలమంద నాగేశ్వరరావు, సంజీవరెడ్డి, నర్సయ్య, రామయ్య ఉన్నారు.

## చిలుకూరులో ధ్యానోత్సవం ప్రారంభం


మాట్లాడుతున్న వరప్రసాద్


ధ్యానోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

**చిలుకూరు :** ప్రతిఒక్కరూ ధ్యానంపై శ్రద్ధ చూపాలని శ్రీరామచంద్ర మిషన్ జోనల్ కోఆర్డినేటర్ వరప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీరామచంద్ర మిషన్ (హార్ట్ ఫుల్ నెట్ సంస్థ) ఆధ్వర్యంలో సోమవారం ధ్యానోత్సవాన్ని వరప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. మూడు రోజుల పాటు సాయంత్రం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు ధ్యానంపై తరగతు లు ఉంటాయని తెలిపారు. ధ్యానం చేయడంతో ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు సీహెచ్‌ఎల్‌ఎల్‌ఎన్ చారి, స్వర్ణలత, అనురాధ, నారాయణరెడ్డి, శంకర్, కస్తూరి రాములు, వెంకట్‌రెడ్డి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత


నామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న దాత

**మోతె :** మండలంలోని నామవరం, రావిపహాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశా లల్లో పదవ తరగతి విద్యార్థులకు అన్నారిగూడెం గ్రామానికి చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు ఉన్నం సత్య నారాయణరావు సోమవారం పరీక్ష ప్యాడ్లు, కంపాస్ బాక్సులు, పెన్ను లు, పెన్సిళ్లు పంపిణీ చేశారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ.10 వేలు పోత్సాహకం అందజేస్తానని ప్రకటిం చారు. ఈ కార్యక్రమంలో పోటు మోహన్‌రావు, వెం కటేశ్వరరావు, హెచ్‌ఎం బీఎల్‌ఎన్ చారి, ఉపాధ్యా యులు ఉన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న సత్యనారాయణ దంపతులు

**మునగాల :** మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్య నారాయణ -రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నరేష్, గోపి, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి పాల్గొన్నారు.

## అలుగూరి వరలక్ష్మి మృతి బాధాకరం

**మునగాల :** మండల కేంద్రానికి చెందిన సీపీఎం సానుభూతిపరురాలు అలుగూరి వరలక్ష్మి(78) మృ తి బాధాకరమని సీపీఎం జిల్లా నాయకుడు దేవరం వెంకటరెడ్డి అన్నారు. సోమవారం వరలక్ష్మి అనా రోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని వెం కటరెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళుల ర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాటి జమీందారి వ్యతిరేక పోరాటంలో వరలక్ష్మి కుటుంబం అనేక నిర్బంధా లకు గురైందని తెలిపారు. వారి కుటుంబ సభ్యులు చివరి వరకు కమ్యూనిస్టులుగా ఉన్నారని అన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ గ్రామ శాఖ కార్యద ర్శులు కిన్నెర వెంకన్న, గద్దం వినోద్, మహిళ సంఘం నాయకురాలు ఉప్పుల పిచ్చమ్మ, అలుగూరి హరి నాథ్‌బాబు, గిరిబాబు, మహేష్, గణేష్ పాల్గొన్నారు.